నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 14 మే 2025

# ఉపాధి కూలీల బిల్స్ వెంటనే విడుదల చేయాలి

## బికేయంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య



**చేవెళ్ల మే 13 (నినాదం న్యూస్):** ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయూ రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు కలకొండా కాంతయ్య అన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల మహాసభలు అంబేద్కర్ భవనంలో నిర్వహించారు.ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతాయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనులు చేసే దగ్గర కనీస వస్తువులైన మంచినీళ్లు టెంటు వైద్య కిట్టు రవాణా సౌకర్యం పారలు గడ్డపారలు ఇలాం టివి లేకుండా సౌకర్యాలు ఏవి లేకుండా పనులు చేయిస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి కూలీలు పనులు చేస్తుంటే కనీస వేతనం కూడా రావడంలేదని ఐదు వారాల నుంచి ఉపాధి కూలి డబ్బులు పెండింగ్లో ఉన్నాయని ఏం తిని పనిచేయాలో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అడిగారు ఎన్ఆర్ఈజీఎస్ కు రెండు లక్షల 85 వేలకోట్ల రూపాయలు కేటాయించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 700 ఇవ్వాలని 200రోజులు పనులు కల్పించాలని కూలి లందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేసి వారి అకౌంట్లో వేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహి స్తామని ఆయన హెచ్చరించారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ 2005 కు ముందు వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన చట్టం కావాలని పోరాడితే 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథ కం తీసుకువచ్చి పేద ప్రజలకు పనులు కల్పిస్తుం దని అది ఎర్రజెండా సిపిఐపోరాట ఫలితమని కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పథకానికి నిధుల కోత విధించి నిర్వీరియ పరుస్తూ పథకాన్ని ఎత్తేక్ష దిశలో ఆలో చన చేస్తుందని ఆయన మండిపడ్డారు ఉపాధి కూలీల పథకాన్ని జోలికి వస్తే ఖబర్దార్ అని మోదీ బిజెపిప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కార్య క్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు కె రామ స్వామి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం బికేఎన్ యుజిల్లా అధ్యక్షులు జె అంజయ్య ప్రధాన కార్యదర్శి బుద్ధుల జం గయ్య ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనా రాయణ మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ వడ్ల మంజుల ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్ బికేఎంయు 4 మండలాల శంకర్పల్లి మండల అధ్యక్షులుగా యశోద కార్యదర్శిగా కుందన భాయ్ షాబాద్ మండల అధ్యక్షులుగా వెంకటేష్కార్యదర్శిగా ఎస్ రాములు మొయినా బాద్ మండల అధ్యక్షులుగా మల్లేష్ కార్యదర్శిగా టీ నర్సింహులు చేవెళ్ల మండల అధ్య క్షులుగా సత్యనారాయణ కార్య దర్శిగా నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 4 మండలాల సిపిఐ మండల కార్యదర్శి నక్క జంగయ్య సత్తిరెడ్డి శ్రీనివాస్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ రైతులకు తక్కువ పెట్టుబడితో

# ఎక్కువ లాభాలు

-అంతర్గత పంటలకుఫామ్ ఆయిల్ తోటలు అనువుగా ఉంటాయి

-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మే 13(నినాదం న్యూస్)** వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో బోయినీ వాసు 4 ఎకరాలతో సాగు చేస్తున్న ఫామ్ ఆయిల్ తోటను మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం నా హాయాంలో ఫామ్ ఆయిల్ తోటల పట్ల రైతులకు అవగాహన కల్పించి సాగు దిశగా ప్రోత్సహించామని అన్నారు. ఫామ్ ఆయిల్ తోటల వల్ల రైతులు దీర్ఘకాల ఆదాయం పొందుతూ అంతర్గత పంటలు వేసుకొని జీవనోపాధి పొందవచ్చని అన్నారు.మార్కెట్ లో ఫామ్ ఆయిల్ మంచి గిరాకీ ఉన్నదని, భవిష్యత్తు మొత్తం ఫాం ఆయిల్ తోటలదని అన్నారు.పంట సాగు చేస్తున్న వాసుకు పలుసూచనలు చేసి అభినందించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, చిట్యాల రాము, నరసింహ, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## 17న జమ్మికుంటలో హనుమాన్ శోభయాత్ర



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్)** ఈ నెల 17న శనివారము సాయంత్రం ఐదు గంటల నుండి జమ్మికుంట పట్టణంలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవస్థానం నుండి ప్రారంభమై స్థానిక విశ్వేశ్వర దేవాలయం బొమ్మల గుడి వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీరామ హనుమాన్ శోభాయాత్ర హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడునని హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు ఆకుల రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంజలి డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యాలు, మహిళలచే కోలాటాలు, మహిళచే బ్యాండు వాయిద్యాలు కొనసాగునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గాంధీ చౌరస్తాలో స్వామీజీలు ప్రవచనం ఉంటుందన్నారు.శోభయాత్ర అనంతరం హనుమాన్ మాలధారణ స్వాములకు అల్పాహారం స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో నిర్వహించబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సముద్రాల ప్రసాద్ ఆచార్యులు, కపర్తి శర్మ, బిజెపి పట్టణాధ్యక్షుడు కొలకాని రాజు,సామల ప్రతాపరెడ్డి, మునిగంటి ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజయ్య, బచ్చు శివన్న, ప%శీ%తాటి రవీందర్ పొనగంటి రవికుమార్ (పీజేఆర్), ఉడుగుల మహేందర్, కొండ్ల నగేష్, మరి అవినాష్, సంద మహేందర్, ఎగ్గని చందు, తదితరులు పాల్గొన్నారు.

# తాగుబోతులకు అడ్డగా మారిన బస్టాండ్


-లైట్లు లేక అంధకారంలో బస్టాండ్

-ఇష్టానుసారంగా తిరుగుతున్న మద్యం ప్రియులు

-బస్టాండ్ లో ప్రయాణికులకు దర్శనమిస్తున్న మద్యం సీసాలు

-గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ ఎక్కడ

-కరువైన పోలీసుల పెట్రోలింగ్





**వనపర్తి ప్రతినిధి, మే 13 (నినాదం న్యూస్)** సర్పంచుల కాలం ముగియడంతో గ్రామాల పర్యవేక్షణ కరువైంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలు కార్యదర్శుల పర్యవేక్షణలోకి వెళ్లాయి..లైట్లు లేకపోవడంతో మద్యం ప్రియులకు అడ్డాగా మారిన ఘటన వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ పంచాయితీకి పది అడుగుల దూరం, నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడుతా ప్రధాన రహదారిపై ఉన్న బస్టాండ్ అంధకారంలో నెలకొన్న నేటికి ఏ అధికారి పర్యవేక్షణ లేకపోవడం ఎంత దుర్భరంగా ఉందో అర్థమవుతుందని పలువురు వాపోతున్నారు. మద్యం కొనుగోలు చేసి నేరుగా హైదరాబాద్ వనపర్తి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న బస్టాండ్ ను తాగడానికి అడ్డాగా మార్చుకున్నారు. గ్రామపంచాయతీ అధికారులు సరైన పర్యవేక్షణ చేస్తూ అంబేద్కర్ చౌరస్తా నుండి ఊరు చివరి వరకు వీధి లైట్లను ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి బస్టాండ్లు, పాఠశాలల్లో తాగుబోతులకు అడ్డాగా మారకుండా ఉండేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో పోలీసులు నిత్యం రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేసేవారు దీంతో తాగుబోతులు వారి ఇష్టానుసారంగా బస్టాండ్ ప్రాంతాల్లో తిరగకుండా జాగ్రత్తపడేవారు. కానీ ఓ పక్క గ్రామపంచాయతీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల బస్టాండ్ ప్రాంతం అంధకారంలో నెలకొంది. మద్యం సీసాలు అక్కడే వదిలేయడం పట్ల ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఉదయం నుంచి ప్రయాణికులు పలు ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాండ్ ప్రాంతంలో వేచి ఉంటారు. లైట్లు లేక బస్టాండ్ అంధకారంలో ఉండటంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి బస్టాండ్, బడి, గుడి ప్రాంతాల్లో లైట్లు వేయాలని, పోలీసులు నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాన్ని పరిశుభ్రతలో కానీ పర్యవేక్షణలో కానీ పంచాయతీ కార్యదర్శిదే కీలక పాత్ర ఉంటుంది. అలాంటి పంచాయతీ కార్యదర్శి గ్రామానికి విధిగా ప్రతి రోజు హాజరైనా కూడా పర్యవేక్షణ కరువైందని స్థానికులు వాపోతున్నారు .

చట్టాన్ని ఉల్లంఘించిన

# మేయర్

## సురేశ్ బాబుపై విచారణకు ఆదేశం

**కడప, (నినాదం):** కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించి మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించాడని కడప మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మేయర్ కుటుంబ సభ్యులకు చెందిన వర్ధిని కన్స్ట్రక్షన్స్ కంపెనీకి కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంపై కడప ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రతినిధిగా మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించారని ఆమె ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో నిపై ఎందుకు అనర్హత వేటు వేయకూడదో సమాధానం చెప్పాలంటూ మార్చి 28న కడప మేయర్ సురేష్ బాబుకు ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. అయితే మేయర్ ఆ నోటీస్ పై హైకోర్టును ఆశ్రయించారు. రెండుసార్లు గడువు పెంచిన కోర్ట్ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎదుట హాజరై సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు మేయర్ సురేష్ బాబు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరు కానున్నారు. సురేష్ బాబు సంజాయిషీపై ప్రభుత్వం సంతృప్తి చెందకపోతే.. ఆయనపై అనర్హత వేసే అవకాశం ఉంది.

రైతు అనుమతి లేకుండా

# రోడ్డు వేయడం సరికాదు

-కాంట్రాక్టరు హన్మంత్ రెడ్డి పై చర్య తీసుకోవాలి

-తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాల నాయకులు



**కొడంగల్, మే 13 (నినాదం న్యూస్)** రైతు అనుమతి తీసుకోకుండానే రైతు పొలంలో నుండి రోడ్డు పనులు కొనసాగించడం సరికాదని మంగళవారం ప్రజాసంఘాల నాయకులు బొంరాస్ పేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. రేగడిమైలారం గ్రామానికి చెందిన కడంపల్లి బాలయ్య అనే దళిత రైతు వ్యవసాయ భూమి సర్వేనంబర్ 197/ఆ పట్టాభూమి లోనుండి బాపన్ చెరువు తాండకు రోడ్డు పనులు ప్రారంభించిన కాంట్రాక్టరు హన్మంత్ రెడ్డి రైతు నుంచి అనుమతి తీసుకోకుండా రోడ్డు పనులు కొనసాగిస్తున్నాడనీ,రైతు వద్దని చెప్పిన కాంట్రాక్టరు ఖాతరు చేయకుండా రోడ్డు పనులు కొనసాగించడం సరికాదని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఇంతటి దౌర్జనానికి పాల్పడుతున్న కాంట్రాక్టరు పై చర్యలు తీసుకోవాలని, అతని లైసెన్సు రద్దు చేయాలని,అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పోరాట హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కే దస్తప్ప,కొత్తూరు లక్ష్మయ్య, దోమ దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల పట్టివేత

## - 15 కిలోల నిషేధిత ప్లాస్టిక్ కవర్లు సీజ్



**నేరేడుచర్ల మే13(నినాదం న్యూస్)** దేశాల మేరకు మున్సిపాలిటీల యందు 120 మైక్రాన్స్ కన్నా తక్కువ వాడే ప్లాస్టిక్ను పూర్తి స్థాయిలో నిషేధించాలని,అందులో భాగంగా పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మేనేజర్ షేక్ యాకుబ్ పాష సిబ్బందితో కలిసి బేకరీలు,టిఫిన్ సెంటర్లు,కిరాణా షాపులు,సూపర్ మార్కెట్లను తనిఖీ చేశారు.120 మైక్రాన్స్ కన్నా తక్కువగా ఉన్న సుమారు 15 కిలోల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసినట్లు తెలిపారు .ఒక బేకరీ,హోటల్ కు రూ.500 లు చొప్పున జరిమానా విధించినట్లు చెప్పారు.పట్టణంలోని అన్ని హోటల్స్,బేకరీ,సూపర్ మార్కెట్లు, కిరాణా షాపులు,టిఫిన్ సెంటర్లలో కచ్చితంగా 120 మైక్రాన్స్ ఉన్న ప్లాస్టిక్ ను వాడాలని ఆదేశించారు.లేని యెడల జరిమానా,చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షరీఫ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు ప్రవీణ్,వార్డు అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కటిక వ్యాపారులకు

# పోలీసుల కౌన్సిలింగ్



చెన్నూర్ మే 13 (నినాదం న్యూస్)జైపూర్ పోలీస్ స్టేషన్ లో బక్రీద్ పండుగ ను దృష్టిలో పెట్టుకొని, కటిక వ్యాపారులకు,మారు బేరం చేస్తూ జంతువులను రవాణా చేసే వారికి జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ తో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు మంగళవారం ఏసీపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పశు వైద్యాధికారి వెంకటేష్ హాజరై బుట్చర్లకు, జంతు రవాణా దారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బక్రీద్ పండగకు విక్రయానికి వినియోగించే జంతువుల ఆరోగ్య నిర్ధారణ సర్టిఫికెట్ ని పశు వైద్యుల చేత పొందాలని సూచించారు. రవాణా సమయంలో పరిమితికి మించి వాహనాల్లో పశువులను ఎక్కించుకొని హింసిస్తూతరలించరాదని హెచ్చరించారు.వ్యాధులు సోకిన పశువుల మాంసాన్ని విక్రయించి ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేయకూడదని వివరించారు. జంతు వద సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి,వ్యర్థాలను శుభ్రంగా తొలగించి, నివాస ప్రాంతాలకు దూరంగా పారవేసి పరిశుభ్రత పాటించాలని చెప్పారు....

రహదారులపై ఆవులు కనబడితే

# గోషాలకు తరలిస్తాం

## చెన్నూర్ మున్సిపల్ కమిషనర్



చెన్నూర్ మే 13 (నినాదం న్యూస్)
చెన్నూర్ పట్టణంలోని ప్రధాన రహదారుల పై ఆవులు, గేదెలు అడ్డుగా పడుకోవడం కారణం గా వాహనదారులు మరియు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవడంతో వచ్చిన ప్రజా ఫిర్యాదుల నేపథ్యంలో రోడ్లపై మూగజీవులు పడుకోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది ప్రమాదాలను అరికట్టే దిశగా చెన్నూర్ పట్టణ పూరపాలక సంఘం వారు చేపట్టబోయే చర్యలలో భాగంగా ఇకపై రోడ్లపై ఉన్న ఆవులు, గేదెలను గోశాలకు తరలిస్తామని చెన్నూర్ మున్సిపల్ కమీషనర్ అన్నారు....

## టెక్నాలజీతో పన్ను ఎగవేతలకు చెక్

**అమరావతి, (నినాదం):** టెక్నాలజీ సహాయంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.. ఆంధ్రప్రదేశ్లో ఆదాయార్జన శాఖలపై మంగళవారం ఆయన మరోసారి సమీక్ష నిర్వహించారు.. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తుంది సీఎం చంద్రబాబు అన్నారు.. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ఏడాదీ రూ. 1 లక్షా 34 వేల కోట్లకు పైగా ఆదాయం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలన్నారు.. అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ- ఏర్పాటు- చేయాలని సూచిం చారు.. ఆదాయార్జన శాఖలపై సమీక్ష నిర్వహిం చిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. అధికారులకు పన్ను వసూళ్లు, ఎగవేతదారుల పట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశర చేశారు.. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు సీఎం చంద్ర బాబు.. బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు ఉన్నప్పటికీ.. పన్ను ఆదా యంలో ఆ స్థాయిలో లేదు.. అధికారులు ఈ విష యంపై దృష్టి పెట్టాలన్నారు..హైదరాబాద్లేనిలోటు- పూడ్చు కోవాలి... మనకు ఆదాయం వచ్చే హైదరాబాద్ లాంటి నగరం లేనందున.. దానిని పూడ్చుకునే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు...

దేశంలో తుర్కియా

# వ్యతిరేక నినాదం

## ఆ దేశ యాపిల్ల అమ్మకాలపై నిషేధం

పుణె,మే13(ఆర్ఎన్ఎ):
పాకిస్థాన్లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్కు వ్యతిరేకంగా పాకిస్థాన్కు తుర్కియే అనుకూలంగా వ్యవహరించడం పై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వస్తోంది. దీంతో టర్కీ ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై మనదేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. 'బాయ్కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. తాజాగా 'బ్యాన్ తుర్కియే' అంటూ పలువురు వ్యాపారులు కూడా ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను విక్రయించేందుకు నిరాకరిస్తున్నారు. పాక్తో ఉద్రిక్త పరిస్థితుల వేళ దేశంలో బాయ్కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఈ క్రమంలో తాజాగా పుణెలోని వ్యాపారులు కూడా ఆ దేశం యాపిల్లను బహిష్కరిస్తున్నట్లు- నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్లో అవి కనిపించకుండా పోతున్నాయి. స్థానికులు కూడా ఇతర ప్రదేశాల నుంచి దిగుమతయ్యే పండ్లను తీసుకుంటున్నారు. పుణెలో మార్కెట్లో తుర్కియే యాపిల్ల సీజన్ టర్నోవర్ రూ.1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. దీంతో వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంటున్నారు. యాపిల్లను అక్కడ నుంచి దిగుమతి చేసుకునే బదులు హిమాచల్, ఉత్తరాఖండ్, ఇరాన్, ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్కు చెందిన కాంగ్రెస్ నేత కుల్దీప్ సింగ్ రాథోడ్ కూడా తుర్కియే తీరుపై ఇటీవల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 2023లో భీకర భూకంప సమయంలో 'ఆపరేషన్ దోస్త్' ద్వారా భారత్ టర్కీ దేశానికి ఎంతో సాయం చేసిందని, అయినప్పటికీ ఆ దేశం దౌత్య ద్రోహానికి పాల్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా అక్కడి దిగుమతులపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్కు సైనిక విమానాలు, యుద్ధనౌకను తుర్కియే పంపించినట్లు- వార్తలు వచ్చాయి. ఆ ఆయుధాలనే భారత్పై పాకిస్థాన్ ప్రయోగిస్తోందని సమాచారం. పహల్గాం దాడి జరిగిన తర్వాత ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్ బైజాన్ మాత్రమే పాక్కు మద్దతిస్తూ ప్రకటనలిచ్చాయి. కశ్మీర్ అంశంలో గతంలో ఎర్డోగాన్ అనేక సార్లు అంతర్జాతీయ వేదికలపై బహిరంగంగా భారత్పై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా దేశంలో నిరసనలు వస్తున్నాయి. తుర్కియా వస్తువును బహిష్కరించాలన్న పిలుపు ఊపందుకుంది.

# ఖానాపురం రేషన్ డీలర్ సస్పెండ్

## ఇంచార్జ్ డీలర్ గా సంఘబోయన శ్రీదేవి...

**కోదాడ(అనంతగిరి),మే13నినాదం** న్యూస్:అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన డీలర్ పై వేటు పడింది. గ్రామంలోని మృతి చెందిన వ్యక్తుల యొక్క బియ్యం సివిల్ సప్లై కు రిటర్న్ పంపించ కుండా అక్రమంగా తన సొంతానికి వినియోగించుకోకపోవడంపై గ్రామస్తులు పలువురు పత్రికా ముఖంగా మంగళవారం ఆరోపణలు చేశారు. వివిధ పత్రికలో వచ్చిన వార్తలపై కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ స్పందించారు. విచారణ చేపట్టాలని ఎమ్మార్వో హిమబిందుకు ఆదేశాలు జారీ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేసిన అనంతరం డీలర్ ను సస్పెండ్ చేసినట్లుగా ఆర్డీవో తెలిపారు. ఖానాపురం ఇన్చార్జి డీలర్ గా అనంతగిరి గ్రామానికి చెందిన సంఘబోయిన శ్రీదేవికి అప్పగించారు.. గ్రామస్తులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని నేటి నుండి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయానున్నట్లుగా తెలిపారు.


## బిల్డింగ్ పైనుంచి దూకుతానంటూ వ్యక్తి హల్చల్...



**కోదాడ,మే 13(నినాదం న్యూస్):** బిల్డింగ్ పైనుంచి దూకుతానంటూ ఓ వ్యక్తి హల్చల్ చేసిన సంఘటన కోదాడ పట్టణంలో రెడ్ చిల్లి వెనకాల మంగళ వారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివ రాల ప్రకారం... ఓ బిల్డర్ ఇంటి నిర్మాణం పూర్తి చేస్తానని మోసగించాడని ఉపేంద్ర చారి ఆరోపిం చాడు. ఇంటి నిర్మాణానికి 20 లక్షలు అప్పుచేసి అతనికి ఇచ్చానని బిల్డర్ తనకు ఇల్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. బిల్డింగ్ పైకి ఎక్కి దూకుతానని హల్చల్ చేయడంతో వారి కుటుంబ సభ్యులు స్థానికులు ఆందోళన చెందారు. విషయం పోలీసులకు సమాచారం అందించడంతో చాకచక్యంగా పోలీసులు వ్యవహరించి ఉపేందర్ చారిని నచ్చజెప్పి కిందకు దించారు.

ఉరి వేసుకుని

# ఒకరి ఆత్మహత్య.



**ఆసిఫాబాద్,మే 13 (నినాదం న్యూస్)**
ఆసిఫాబాద్ మండలంలోని అడ గ్రామానికి చెందిన బావునే గణేష్ 35. ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్ఐ శ్యాంరావు తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ డ్రైవరైన గణేష్ వచ్చిన డబ్బులతో తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవ పడేవారు. దీంతో రెండు రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపో యింది. ఈక్రమంలో సోమవారం రోజంతా మద్యం సేవించి ఇంటికి వచ్చిన గణేష్ మనస్థాపానికి గురై అర్ధరాత్రి ఇంట్లో దులానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకులదే..

## మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహ్మద్.

**ఆసిఫాబాద్,మే13,(నినాదం న్యూస్):** పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పోషకాలదేనని మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహ్మద్ అన్నారు. మంగళవారం జైన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో పోషకాలకు నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా పిల్లలకు నాణ్యమైన విద్య. భోజనం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వీటిని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని కోరారు.



# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- దుద్దెనపల్లి, బొమ్మకల్ లో భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 13(నినాదం న్యూస్)** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ మండలం సైదాపూర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో, బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు . భూ భారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు భూ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైదాపూర్ లోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని వేరుగా నమోదు చేసి రెవెన్యూ సదస్సులో ముగిసేలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీ సేవా, ఆన్లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటే రైతులకు సహకరించి నమోదు అయ్యేట్టుగా చూడాలని తెలిపారు. సదస్సులో హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్లు కనకయ్య, శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి

- ప్రోగ్రాం పరిశీలకులు సి.హెచ్. ప్రద్యుమ్న కుమార్
- ఉపాధ్యాయులకు 5 రోజులు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ





**సుల్తానాబాద్, మే 13 (నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందు కు కృషి చేయాలి అని కరీంనగర్ జిల్లా విద్యాశిక్ష ణ కళాశాల,ప్రోగ్రాం పరిశీలకులు సి. హెచ్. ప్రద్యు మ్న కుమార్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ లో 13 వ తేది నుండి 17 వ తేదీ వరకు5 రోజులుపెద్దపల్లి జిల్లాలోని ఉపాధ్యాయు లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా సి. హెచ్. ప్రద్యుమ్న కు మార్ మాట్లాడుతూ, విద్యావ్యవస్థలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా భోధన మెల కువలు ఈ కెపాసిటీ బిల్డింగ్ శిక్షణలో భాగంగా క్లా స్రూమ్ సినారియోస్, డెవలప్మెంట్ ఇంటరాక్టివ్ స్కిల్స్,ఫార్మేటివ్ అసెస్మెంట్ టూల్స్, ఐ.సి.టి. స్కిల్స్, సి.పి.డి.,కంటెక్చువల్ గ్రామర్, ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్, డెవలపింగ్ రిఫ్లెక్టింగ్ థింకింగ్, ఎక్సటెన్సి వ్ రీడింగ్,స్ట్రాటజీస్ ఫర్ స్ట్రగుల్ఇంగ్గ్ రీడర్స్ తది తర అంశాలు రిసోర్స్ పర్సన్ ల ద్వారా నేర్చుకొని ఆంగ్లం విషయానికి సంబంధించిన అభ్యసన సా మర్థ్యాలు పెంపొందించుటకు తగిన విధంగా పా ఠ్యపుస్తంలోపొందుపరచిన భోధనవ్యూహాలు తూ చ తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. రి సోర్స్ పర్సన్ లు చెప్పే అంశాలు నోట్స్ తయారు చేసుకొని లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఇం టరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వందశాతం ఉపయోగిం చి టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన వి ద్యను అందించేందుకు కృషి చేయాలని, ఆంగ్లం భాషలోని నాలుగు నైపుణ్యాలైన శ్రవణం, భాషనం, పఠనం లేఖనం పై వివిధ రకాలైన సృజనాత్మక కృ త్యాలను రూపొందించి విద్యార్థుల్లో ఆంగ్లం సామ ర్థ్యాలు పెంపొందించాలని, ఆంగ్లం లో వెనుకబడ్డ విద్యార్థులను పాఠశాల ప్రారంభంలో గుర్తించి గ్రూ పుల వారీగా అభ్యాసం చేయించాలని, రికార్డు మె యింటెయిన్ చేయాలని,తరగతి గదిలో నేర్చుకొ నే వాతావరణాన్ని కల్పించడం ఉపాధ్యాయుల భాధ్యత అని గుర్తుచేశారు. అనంతరం జిల్లా క్వా లిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.ఎం. షేక్ ఉపాధ్యాయు లతో మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ కెపాసిటీ బిల్డిం గ్ శిక్షణలో ఉపాధ్యాయుల ఆంగ్ల బోధనా తరగతి అనుభవాల కేసు స్టడీ,తరగతి గది వ్యక్తి గత అ నుభవాలు,బృంద చర్చలు జరుపుకొని , నూతన మైన, సృజనాత్మకమైన విద్యా ప్రణాళికలు రూ పొందించుకొని అభ్యసన ఫలితాలు సాధించేలా భోధన చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని, ఉ పాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కో రారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, ఎం. ఇ. ఓ. అరేపల్లి రాజయ్య, మోడల్ స్కూల్ ప్రిన్స్ పా ల్, డాక్టర్. గోల్బి బల్బీర్ కౌర్, రిసోర్స్ పర్సన్లు గ డ్డం జగదీశ్వర్, జైద శ్రీనివాస్, డింగరి నాగరాజు, కడవేరు శ్రీనివాస్ ,రామగుండం,పెద్దపల్లి, శ్రీరాం పూర్, పాలకుర్తి, ఓదెల,ముత్తారం మండలాల నుండి 80మంది ఉపాధ్యా యులు, సి. ఆర్. పీ లు కిరణ్, సదానందం, ఎం.ఐ.ఎస్. ప్రియాంక పాల్గొ న్నారు.

# 4 లేబర్ కోడ్‌లపై పోరాడుదాం

- 20న సమ్మెను జయప్రదం చేయండి



**మంచిర్యాల ప్రతినిధి మే 13(నినాదం న్యూస్):** మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఈ 20న జరిగే సమ్మెతో తిప్పికొట్టాలనీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పేర్కొన్నారు.మంగళవారం శ్రీరాంపూర్ ఓసి, మరియు ఆర్కె 5 గనులలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, ఐఎన్టి యుసి ఉపాధ్యక్షుడు శంకర్రావు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి, ఐఎఫ్టియు నాయకులు కాంతయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు మేలు కలిగేలా నూతన కార్మిక చట్టాలను తీసుకువస్తుందని పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రోత్సహించేందుకు స్వాతంత్ర పూర్వం నుండి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నూతన 4 కోడ్ ద్వారా 1886 నుంచి కార్మికులు అనేక పోరాటాల ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న 8గంటల పని దినాలు 12 గంటలు మార్చడానికి, గ్రాట్యూటీ చట్టం పేమెంట్, పేమెంట్ ఆఫ్ వేజెస్, బోనస్ చట్టం తదితర చట్టాలను తుంగలో తొక్కడానికి మోడీ ప్రభుత్వం యాజమాన్యాల అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి 4 కోడ్ లుగా విభజించాలని చూస్తుందని భవిష్యత్తులో కార్మిక సంఘాలు కార్మికుల హక్కుల కోసం సమ్మె చేయడానికి కూడా వీలు లేకుండా 51% కార్మికుల అంగీకారంతో సమ్మె చేయాలని చట్టం తీసుకురావడం దారుణం అన్నారు. 1931 నైజాం ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం ప్రకారం గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు నిల్వలను సింగరేణికే కేటాయించాలని, సింగరేణి కార్మికులకు సొంత ఇంటికి పతకం ద్వారా 200 గజాల భూమిని 30 లక్షల వడ్డీ లేని రుణాన్ని ఇవ్వాలని, సింగరేణిలో నూతన బొగ్గు గనులను ప్రారంభించాలని గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు నిల్వలను సింగరేణికే కేటాయించాలని, కోల్ ఇండియాలో చెల్లిస్తున్న అలవెన్స్ లపై మినహాయింపు సింగరేణి కార్మికులకు కూడా చెల్లించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని తదితర డిమాండ్లతో జరగబోయే ఈ సమ్మెను కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని జేఏసీ నాయకులుగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్క సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, ఐ ఎన్ టి యుసి నాయకులు కలవైన శ్యామ్, గరిగస్వామి, జాన్సన్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, నాయకులు బండి రమేష్, సిఐటియు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి హరి గోపాల్, బాలాజీ, ఐ ఎఫ్ టి యు నాయకులు రాజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.





# మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**భీమదేవరపల్లి మే 13 (నినాదం న్యూస్):** పరకాల నియోజకవర్గం లోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళ వారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమ కొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి డెయిరీ అధ్యక్షురాలు ధనశ్రీ, జిఎం భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు. త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. 6 మండలాలలో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు.ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# రెండో విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయండి

- కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మే 13 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత బంధు పథకంలో ఇంకా మంజూరు కాకుండా మిగిలిపోయిన సుమారు 5,000 లబ్ధిదారులకు తక్షణమే రెండవ విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళిత బంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈ పథకం కింద 18,000 లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శకంగా నిలిచాయి. ఇప్పటివరకు 13,000 మందికి నిధులు విడుదలై, వారు తమ యూనిట్లను విజయవంతంగా అమలు చేసుకున్నారు. అయితే మిగిలిన సుమారు 5,000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఎదురుచూస్తున్నారు. వారి ఖాతాల్లో పైసలు జమ అయినప్పటికీ వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడమే వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బ తీసిందని తెలిపారు. ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసినా, ఇప్పటికీ ఒక్క లబ్దిదారుడి కీ నిధులు విడుదల కాలేదని అన్నారు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఖాతాల్లో ఉన్న ఫ్రీజ్ ను తక్షణమే ఎత్తివేయాలని మిగిలిన 5,000 లబ్ధిదారులకు రెండవ విడత నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపీపీ పావని వెంకటేశ్, మొలుగు దిలీప్, నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ నోరు అదుపులో పెట్టుకో

- సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదు
- ఉనికిని కోసమే సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు
- జిల్లా కాంగ్రెస్ ఫిషర్మెన్ బండి మల్లేష్



**జమ్మికుంట, మే13 (నినాదం న్యూస్) :** బిజెపి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజాక్షేత్రంలో తిరగకుండా అడ్డుకుంటామని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఫిషర్ మెన్ బండి మల్లేష్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక ఉన్నతమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పట్టుకొని నా కొడుకా అని సంబోధించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్యవంతులని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నది అని అన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని వారు హెచ్చరించారు. కెసిఆర్ పార్టీ నుండి బహిష్కరిస్తే చంపుకుంటారా సాదుకుంటారా అని కన్నీళ్లు పెట్టుకొని హుజురాబాద్ లో ప్రజలు దయతలచి గెలిపిస్తే నిన్ను నమ్మిన ప్రజలను మోసం చేసి అభివృద్ధిని గాలికి వదిలేసి మీ ఆస్తులను కాపాడుకోవడానికి బిజెపి పార్టీలో చేరి మల్కాజిగిరి కి పారిపోయిన ఈటల రాజేందర్ ముఖ్యమంత్రిని తిట్టే స్థాయి నీకు లేదని వారు హితవు పలికారు. భవిష్యత్తులో మరొకసారి సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని నోరు అదుపులో పెట్టుకొని ఉండాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ సింగిరెడ్డి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెలతాడు దొంగ అరెస్టు



**మంచిర్యాల ప్రతినిధి, మే 13 (నినాదం న్యూస్):** మహిళ మెడలో పుస్తెలతాడు అపహరించిన దొంగను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 30న పొక్కురు గ్రామానికి చెందిన గద్దె సమ్మక్క మంచిర్యాల బస్టాండ్ నుండి ఆసిఫాబాద్ వెళ్ళుట కొరకు బస్టాండ్ లో వేచి చూస్తుంది. ఆ సమయంలో ఒక వ్యక్తి ఆమె వద్దకు వచ్చి ఆమెతో బస్టాండ్ లో దొంగలున్నారని చెప్పి ఆమె మెడ లో ఉన్న 3 తులాల బంగారు పుస్తెలతాడు ఉండగా దృష్టి మరల్చి ఆమె వద్దనుండి దొంగిలించుకొని పారిపోయాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పట్టణ ఇన్స్ పెక్టర్ శ్రీ ప్రమోద్ రావు గారి ఆధ్వర్యంలో ఎస్సై లు కిరణ్ కుమార్ , ప్రవీణ్ కుమార్, మరియు క్రైమ్ పార్టీ ఉపేందర్ ,హెడ్ కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్ లక్ష్మణ్, మహేష్ బాబు, రెడ్డి రాజుల తిరుపతి నేరస్తున్ని మంగళవారం పట్టుకొని 3తులాల పుస్తెలా తాడు నేరస్థుని వద్ద నుండి రికవరీ చేసినారు. నేరస్తున్ని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం పంపనైనది అని మంచిర్యాల ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు తెలియ జేసినారు. నేరస్థుడు గాజుల రాజారావు (50) ఉత్కూర్ గ్రామం, లక్షెట్టి పేట మండలం,జిల్లా మంచిర్యాల చెందినవారని తెలిపారు.

# మానవ హక్కుల వాటి గురించి అవగాహన




**అల్వాల్, మే 13 (నినాదం న్యూస్) :** మానవ హక్కులు వాటిని దుర్వినియోగం చేసుకోకుండా హక్కులను కాపాడు కోవాలి. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల గురించి పొందుపరిచారు. సమానత్వము, స్వేచ్ఛ జీవి, ఎవరికి తోచిన మతాన్ని వారు ఎన్నుకునే హక్కు ,ఆచార వ్యవహారాలను కాపాడుకునే హక్కు హింస నుండి స్వేచ్ఛ, విద్య వైద్య హక్కు, న్యాయస్థానం నుండి న్యాయం పొందే హక్కు మరెన్నో ఉన్నాయి. చట్టం ముందు అందరూ సమానులే. మానవ హక్కుల వాటిపై ఎన్నో విషయాలు ప్రజలకు అవగాహన కల్పించిన అరుణాచలం అయ్యప్ప.ఈ కార్యక్రమము కాంగ్రెస్ నాయకురాలు పౌర హక్కుల తెలంగాణ నాయకురాలు పద్మ ఆధ్వర్యంలో ఇందిరానగర్ లో నిర్వహించారు. పద్మను శాలువా మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి పౌర హక్కుల సంఘం నుండి జయంత్ భాష, నాగమణి, రవి, నవీన్, స్థానిక నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, చంద్రశేఖర్, సూర్య కిరణ్, దేవేందర్, కృష్ణ గౌడ్ ,భాస్కర్, వీనస్ మేరీ, బబిత నిర్మల, విమల ,జ్యోతి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు